క్లుప్తంగా

కుభీర్ ఎస్సైగా సందీప్



కుభీర్: కుభీర్ నూతన ఎస్సైగా కె.సందీప్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. సందీప్ భైంసాటౌన్ నుంచి బదిలీపై కుభీర్‌కు రాగా.. ఇక్కడ పని చేసిన ఎస్సై ఎండీ.షరీఫ్ బదిలీపై భైంసాటౌన్ వెళ్లారు. ఎస్సైని సిబ్బంది సన్మానించారు.

డీజే సీజ్..పలువురిపై కేసు

లక్ష్మణచాంద: మండల కేంద్రంలో పుట్టినరోజు సందర్భంగా ఆదివారం అర్ధరాత్రి డీజే ఏర్పాటు చేసుకొని డ్యాన్స్ చేసిన పలువురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. రోడ్డుపై న్యూసెన్స్ చేసి కానిస్టేబుళ్ల విధులకు ఆటంకం కల్గించిన డీజే నిర్వాహకుడు ఎర్రబోయిన సందీప్, ఏడ్దంగి ముత్యం, నరేందర్, ఉదయ్, లక్ష్మణ్‌తోపాటు మరికొందరిపై కేసు నమోదు చేసి డీజే వాహనం సీజ్ చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

కుంటాల: మండలంలోని ఓలా వాగు నుంచి లింబా(బి) గ్రామానికి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను సోమవారం పట్టుకున్నట్లు ఎస్సై హన్మాండ్లు తెలిపారు. పట్టుకున్న ట్రాక్టర్‌ను తహసీల్దార్‌కు అప్పగించినట్లు వెల్లడించారు. అనుమతుల్లేకుండా రవాణా చేస్తే చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు.

భైంసాటౌన్: మండలంలోని మాటేగాం వద్ద అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకున్నట్లు రూరల్ ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. తదుపరి చర్యల కోసం రెవెన్యూ అధికారులకు అప్పగించినట్లు పేర్కొన్నారు.

ఇళ్లు ఇవ్వాలని కలెక్టర్‌కు వినతి

నిర్మల్‌టౌన్: పట్టణంలోని చైన్‌గేట్ నుంచి బంగల్‌పేట్ వరకు రోడ్డు విస్తరణలో ఇరువైపులా ఇళ్లు కోల్పోయిన 170 మందికి న్యాయం చేయాలని సోమవారం మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్, పాలనాధికారి ఆశిష్ సంగ్వాన్‌ను కలిశారు. గతంలో హామీ ఇచ్చినట్లు ఇళ్లు కోల్పోయిన వారికి డబుల్ బెడ్ రూం ఇళ్లు మంజూరు చేయాలని కోరారు.

మొక్కజొన్న పంట ధ్వంసం

కుంటాల: మండలంలోని లింబా(కె) శివారులో ఆదివారం రాత్రి మెల్ల సాయికి చెందిన మొక్కజొన్న పంటను అడవిపందులు ధ్వంసం చేశాయి. ఎకరన్నర పంటను ధ్వంసం చేయడంతో రూ.లక్ష వరకు నష్టం వాటిల్లిందని రైతు వాపోయాడు. ప్రభుత్వం పరిహారం అందించాలని బాధితుడు వేడుకున్నాడు.

ప్రణాళికతో చదవాలి

సోన్: విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదివి వార్షిక పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని స్థానిక వైద్యులు సురేశ్ పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు ప్రేరణ, శిక్షణపై అవగాహన కల్పించారు. ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు రమాదేవి, డాక్టర్ రమేశ్, హెల్త్ సూపర్‌వైజర్ సంతోష్‌కుమార్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నిర్మల్ విద్యార్థులకు పతకాలు

నిర్మల్‌టౌన్: బెల్లంపల్లి పట్టణంలో ఆదివారం నిర్వహించిన జాతీయస్థాయి కరాటే పోటీల్లో నిర్మల్‌కు చెందిన పలు పాఠశాలల విద్యార్థులు బంగారు పతకాలు సాధించారు. నిర్వాహకులు పతకాలు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈసందర్భంగా విద్యార్థులను తెలంగాణ రాష్ట్ర జేకేఏ ఉపాధ్యక్షుడు తేజేంద్రసింగ్ భాటియా, జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్, కరాటే మాస్టర్లు రాజు, వంశీ, చిరంజీవి, నరేశ్ తదితరులు అభినందించారు.

విగ్రహాల ఏర్పాటుకు భూమిపూజ

సారంగపూర్: మండలంలోని ఆలూరులో వీడీసీ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహరాజ్, పోరాటయోధురాలు చాకలి ఐలమ్మల విగ్రహాల ఏర్పాటుకు సోమవారం భూమిపూజ చేశారు. అంతకుముందు శివాజీ జయంతి నిర్వహించారు. పలువురు గ్రామస్తులు, ఆయా పార్టీల నాయకులు, వీడీసీ సభ్యులు తదితరులు ఉన్నారు.

యువత చెడుకు దూరం ఉండాలి

కుంటాల: యువత చెడు వ్యసనాలకు దూరం ఉండాలని ఎస్సై హన్మాండ్లు సూచించారు. సోమవారం మండలంలోని మెదన్‌పూర్‌లో మత్తు పదార్థాలతో కలిగే అనర్థాలపై యువతకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చంద్రకాంత్ పటేల్ గ్రామస్తులు పాల్గొన్నారు.

నర్సరీల్లో మొక్కలను సంరక్షించాలి

కడెం: వేసవి సమీపిస్తున్నందున నర్సరీల్లో మొక్కలు ఎండిపోకుండా సంరక్షించాలని ఎంపీవో రత్నాకర్‌రావు అన్నారు. సోమవారం మండలంలోని లింగాపూర్, సారంగపూర్ గ్రామాల్లోని నర్సరీలను పరిశీలించారు. అనంతరం జీపీ రికార్డులను పరిశీలించారు. పారిశుద్ధ్య, నీటి సమస్యలు తలెత్తకుండా చూడాలని కార్యదర్శులకు సూచించారు. ఇందులో కార్యదర్శులు ముబీన్, నరేశ్ తదితరులు ఉన్నారు.

శివాజీ మహరాజ్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

- ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్
- గ్రామాల్లో పోరాటయోధుడి జయంతి
- నివాళులర్పించిన నాయకులు



సోన్ మండలం న్యూవెల్మల్‌లో..



తానూరు: ఎల్విలో శివాజీ విగ్రహం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రామారావ్ పటేల్

తానూరు: ప్రతి ఒక్కరు ఛత్రపతి శివాజీ మహరాజ్‌ను ఆదర్శంగా తీసుకోవాలని ముధోల్ ఎమ్మెల్యే రామారావ్ పటేల్ అన్నారు. సోమవారం మండలంలోని ఎల్వి గ్రామంలో ఎమ్మెల్యే శివాజీ విగ్రహం ఆవిష్కరించి మాట్లాడారు. శివాజీ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ర్యాలీలు నిర్వహించి నృత్యాలు చేశారు. శివాజీ పటేల్, చిన్నారెడ్డి, బాలాజీ పటేల్, గంగాధర్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

భైంసాటౌన్: భైంసా మండలంలోని బిజ్జూర్ గ్రామంలో సోమవారం ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని ఎమ్మెల్యే రామారావ్ పటేల్ ఆవిష్కరించారు. శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీజేపీ నాయకులు, కమిటీ సభ్యులు, హిందూ వాహిని కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

సోన్: మండలంలోని పలు గ్రామాల్లో శివాజీ జయంతి నిర్వహించారు. న్యూవెల్మల్‌లో శివాజీ విగ్రహానికి శివాజీ మహరాజ్ యువజన సంఘ సభ్యులు పూలమాలలు వేశారు. వీడీసీ చైర్మన్ రెమ్మాయి సాగర్, పిండి మల్లయ్య, భోజన్న, సాగర్, శ్రీనివాస్, సాయన్న, భూమేశ్ ఉన్నారు.

సారంగపూర్: మండలంలోని గ్రామాల్లో హిందూ వాహినీ ఆధ్వర్యంలో శివాజీ జయంతి నిర్వహించారు. వారి విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేశారు. హిందూవాహినీ మండలాధ్యక్షుడు దాసరి ప్రశాంత్, విలాస్, తిరుమలచారి, భీమలింగం, సత్య, రవి, భోజన్న తదితరులు ఉన్నారు.

లక్ష్మణచాంద: మండలంలోని తిర్పెల్లి, లక్ష్మణచాంద, వడ్యాల్, రాచాపూర్, పార్‌పెల్లి, పీచర, చామన్‌పెల్లి, పొట్టపెల్లి(కే), చింతల్‌చాంద, మునిపెల్లి గ్రామాల్లో శివాజీ జయంతి నిర్వహించారు. శివాజీ యూత్ సభ్యులు, వీడీసీ సభ్యులు పాల్గొన్నారు.

కుంటాల: మండలంలోని ఓలా, అందాకూర్, పెంచికల్‌పాడ్, కుంటాల, కల్లూర్ గ్రామాల్లో మరాఠా యోధుడు శివాజీ జయంతి నిర్వహించారు. హిందూవాహిని కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ముధోల్: మండల కేంద్రంలోని ఆర్యమరాఠ సంఘ భవనంలో శివాజీ మహరాజ్ జయంతి నిర్వహించారు. ముధోల్‌లో ప్రత్యేక వాహనంలో శివాజీ చిత్రపటం ఉంచి శివాజీచౌక్ వరకు ర్యాలీ తీశారు. మరాఠ సంఘం నాయకులు, హిందూ వాహిని, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

లోకేశ్వరం: ప్రతిఒక్కరూ ఛత్రపతి శివాజీ చూపిన బాటలో నడవాలని వైస్ ఎంపీపీ మామిడి నారాయణ్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని ధర్మోర, సాథ్గాం, హవర్గా, రాజూర, హథ్‌గాం, పుస్పూర్ గ్రామాల్లో శివాజీ జయంతి నిర్వహించారు. ఎంపీటీసీ సభ్యుడు దత్తురాం పటేల్, మాజీ ఎంపీపీ లింగాల పోతన్న, గంగాధర్, శ్రీనివాస్‌రావు పటేల్, భాస్కర్, ప్రకాశ్, సాహెందర్, అనిల్‌పటేల్, ఆజోబ పటేల్, నర్సయ్య, రమేశ్ గౌడ్, స్వామిగౌడ్, ఈరన్న ఉన్నారు.

ఖానాపూర్: పట్టణంతోపాటు మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పలువురు పోరాటయోధుడి విగ్రహాలతోపాటు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో బజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో ధ్వజారోహణ అనంతరం ప్రధాన వీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు.

కుభీర్: మండలకేంద్రంతోపాటు గోడాపూర్‌లో శివాజీ జయంతి నిర్వహించారు. కుభీర్ విఠలేశ్వర మందిరంలో శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేశారు. అంతకుముందు వీధులగుండా ర్యాలీ తీశారు. కార్యక్రమంలో హిందూ వాహిని, బీజేపీ నాయకులు, హిందూ సంస్థల కార్యకర్తలు పాల్గొన్నారు.

జిల్లా కేంద్రంలో..

నిర్మల్‌టౌన్: జిల్లా కేంద్రంలోని మంజులాపూర్‌లో శివాజీ విగ్రహానికి పూలమాలలు వేశారు. మాజీ ఎంపీపీ అయిండ్ల పోశెట్టి, బీజేపీ నాయకులు శంకర్‌యాదవ్, కాలనీవాసులు పాల్గొన్నారు.

నిర్మల్‌లోని చింతకుంటవాడలో హిందూవాహిని ఆధ్వర్యంలో శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి క్షీరాభిషేకం చేశారు. గంగ్రత్ రమణ, పోశెట్టి , కందుల రాజేశ్వర్, రాజశేఖర్, కుంట శేఖర్, హిందూ వాహిని నిర్మల్ సహా సంయోజక్ ఆకాశ్‌గౌడ్, మహేశ్, రాజేశ్, శివ పాల్గొన్నారు.

జిల్లా కేంద్రంలోని డాక్టర్ కావేరి గ్రంథాలయంలో శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేశారు. లైబ్రేరియన్ దీపక్‌రెడ్డి, ఫౌండేషన్ కోఆర్డినేటర్ పోలీస్ భీమేశ్, రాజమణి, పాఠకులు పాల్గొన్నారు.

నిర్మల్ శివాజీచౌక్‌లో శివాజీ విగ్రహానికి మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్, కౌన్సిలర్లు పూలమాలలు వేశారు.

శివాజీ బాటలో నడవాలి

నిర్మల్‌టౌన్: హిందూ ధర్మరక్షణకు శివాజీ చూపిన బాటలో యువత నడవాలని బీజేఎల్పీ నేత మహేశ్వర్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని శివాజీచౌక్‌లో పోరాట యోధుడి విగ్రహానికి క్రేన్ సాయంతో పూలమాలలు వేశారు. బీజేఎల్పీ నేతగా ఎన్నికై మొదటిసారి నిర్మల్‌కు రావడంతో పార్టీ అభిమానులు, కార్యకర్తలు స్వాగతం పలికారు. ఛత్రపతి శివాజీ సేవాసమితి వ్యవస్థాపకుడు రాజు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు అంజుకుమార్‌రెడ్డి, అయ్యన్నగారి రాజేందర్, రాంనాథ్, రాజేశ్వర్‌రెడ్డి, శంకర్ పాల్గొన్నారు.

దస్తురాబాద్: మండల కేంద్రంలో హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో శివాజీ మహరాజ్ విగ్రహం ఆవిష్కరించారు. ఆయా సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పెంబి: మండల కేంద్రం, మందపల్లితో పాటు పలు గ్రామాల్లో శివాజీ మహరాజ్ జయంతి నిర్వహించారు. గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించారు. నాయకులు, భజరంగ్‌దళ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

నిర్మల్‌రూరల్: జిల్లా కేంద్రంలోని శివాజీ విగ్రహానికి బీఎస్పీ ఆధ్వర్యంలో పూలమాలలు వేశారు. ఆ పార్టీ జిల్లా ఇన్‌చార్జి నెర రాజన్న, జిల్లా అధ్యక్షులు మార రాజన్న, కార్యదర్శి డాక్టర్ రాజేశ్వర్, దాసరి రాయుడు, జిల్లా మహిళా కన్వీనర్ లతా యాదవ్, లక్ష్మి,కరుణ, జగన్మోహన్ పాల్గొన్నారు.



ముధోల్‌లో..



కుభీర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న కార్యకర్తలు



సారంగాపూర్‌లో..



నిర్మల్‌లోని చింతకుంటవాడలో



పెంబిలో



లక్ష్మణచాంద: రాచాపూర్‌లో..



కుంటాలలో..



ఖానాపూర్ : సుర్జాపూర్‌లో..



లోకేశ్వరం : ధర్మోరలో..



నిర్మల్‌లో శివాజీ విగ్రహం వద్ద బీఎస్పీ నేతలు

అనారోగ్యంతో ఐకేరెడ్డి సోదరుడు మృతి

- పలువురు ప్రముఖుల సంతాపం
- ఫోన్‌లో మాజీ మంత్రికి కేసీఆర్ పరామర్శ



ఇంద్రకరణ్‌రెడ్డిని పరామర్శిస్తున్న నాయకులు

నిర్మల్‌ఖిల్లా: మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి కుటుంబంలో విషాదం నెలకొంది. ఐకేరెడ్డి సోదరుడు హన్మంత్‌రెడ్డి సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు. వారి మృతిపై పట్ల మాజీ సీఎం కేసీఆర్ ప్రగాఢ సంతాపం వ్యక్తంచేశారు. ఫోన్‌లో మాట్లాడి ఇంద్రకరణ్‌రెడ్డిని ఓదార్చారు. ఎమ్మెల్యే హరీశ్ రావు, ఎంపీ సంతోష్‌కుమార్ ఇంద్రకరణ్‌రెడ్డిని ఫోన్‌లో పరామర్శించారు. వారి స్వగ్రామం ఎల్లపల్లిలో అంత్యక్రియలు నిర్వహించారు. ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి మృతదేహానికి నివాళులర్పించారు. ఎమ్మెల్సీ విఠల్, బోథ్ ఎమ్మెల్యే అనిల్‌జాదవ్, జెడ్పీ పర్సన్ విజయలక్ష్మిరెడ్డి, ఉమ్మడి జిల్లాకు చెందిన మాజీ ఎమ్మెల్యేలు జోగురామన్న, కోనేరు కోనప్ప, విఠల్‌రెడ్డి, దివాకర్‌రావు, మాజీ ప్రజాప్రతినిధులు అంత్యక్రియల్లో పాల్గొన్నారు. వారి కుటుంబసభ్యులను ఓదార్చి సానుభూతి తెలిపారు.

మేడారంలో ఖానాపూర్ ఎమ్మెల్యే పూజలు



తులాభారంలో ఎమ్మెల్యే బొజ్జు, పక్కన సీతక్క

ఖానాపూర్: ములుగు జిల్లా మేడారంలో సమ్మక్క, సారలమ్మలను జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్కతో కలిసి సోమవారం ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు దర్శించుకున్నారు. కుటుంబసమేతంగా పూజలు చేశారు. బెల్లం తూలాభారం వేసి మొక్కులు చెల్లించుకున్నారు. ప్రజలు సుఖసంతోషాలతో ఉండి.. పాడి పంటలు బాగుండాలని మొకుక్కుకున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.

గృహప్రవేశం చేసిన బొజ్జు..

ఖానాపూర్: హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో సోమవారం ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు గృహప్రవేశం చేశారు. కుటుంబ సమేతంగా నాగోబా చిత్రపటానికి ప్రత్యేక పూజ లు చేసి గృహప్రవేశంలో పాల్గొన్నారు. నియోజకవర్గంలో అందుబాటులో లేకుంటే ప్రజలు హైదరాబాద్ క్వార్టర్స్‌కు సైతం తనను సంప్రదించవచ్చని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

మందపల్లిలో కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు



విద్యార్థులు, సిబ్బందితో సత్యనారాయణ

పెంబి: మండలంలోని మందపల్లి కేజీబీవీలో నోబెల్ ఎడ్యుకేషనల్ ఎంపవర్మెంట్ సొసైటీ, సిమ్సన్ ఫార్మా లిమిటెడ్ ఎండీ పెంచల సత్యనారాయణరావు కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేశారు. సోమవారం 10కంప్యూటర్లు, 10టేబుళ్లు, 20 కుర్చీలు, 10 యూపీఎస్‌లు, 10హెడ్ ఫోన్లు, టీవిని అందజేశారు. అనంతరం సత్యనారాయణరావు ల్యాబ్‌ను ప్రారంభించారు. వారు మాట్లాడుతూ త్వరలో మరిన్ని పాఠశాలల్లో కంప్యూటర్ ల్యాబ్‌లు ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో సంస్థ అధినేత సురేశ్ కుమార్, సెక్టోరియల్ అధికారి శ్రీదేవి, ఎస్‌వో వీణ తదితరులు పాల్గొన్నారు.

జయంతి ఉత్సవాలకు తరలిరావాలి



ఖానాపూర్‌లో పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

ఖానాపూర్: జిల్లాకేంద్రంలో ఈనెల 21న నిర్వహించే శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవాలకు బంజారాలు తరలివచ్చి జయప్రదం చేయాలని బంజారా నాయకులు కోరారు. సోమవారం పట్టణంలోని ఆర్అండ్ బీ విశ్రాంతిభవనం ఆవరణలో జయంతి పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో బానావత్ సిద్ధార్థ్ నాయక్, రాజేశ్‌నాయక్, గుగ్లావత్ ప్రేమ్‌దాస్, శేఖర్‌నాయక్ తదితరులు ఉన్నారు.

పాండ్వపూర్‌తండాలో..

కడెం: జిల్లా కేంద్రంలో నిర్వహించే సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతిని విజయవంతం చేయాలని ఉత్సవ కమిటీ జిల్లా సభ్యుడు భుక్యా రాజేశ్‌నాయక్ పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని పాండ్వపూర్ తండాలో బంజారాలతో కలిసి జయంతి పోస్టర్ ఆవిష్కరించారు. చందునాయక్, సుధాకర్ నాయక్ తదితరులు ఉన్నారు.

విటమిన్ ఏతో కంటిచూపు మెరుగు

ఖానాపూర్: చిన్నారులు విటమిన్ ఏ ద్రావణం తాగితే కంటిచూపు మెరుగవుతుందని వైద్య సిబ్బంది పేర్కొన్నారు. పట్టణంలోని ఆరోవార్డు పరిధిలో ఉన్న బర్కత్‌పుర అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు విటమిన్ ఏ టానిక్ అందించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ వరలక్ష్మి, వైద్యసిబ్బంది నారాయణ, సుప్రియ తదితరులు ఉన్నారు.

సీమంతాలు

ఖానాపూర్: పట్టణంలోని 11వవార్డు పరిధిలోని రాజీవ్‌నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచ ర్ విజయలక్ష్మి పోషకాహారంపై అవగాహన కల్పించారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులు కేంద్రానికి వచ్చి పోషకాహారం తీసుకోవాలని సూచించారు.

రోడ్డు పనులు ప్రారంభం

కుభీర్: మండల కేంద్రంలోని యాదవ కాలనీలో సోమవారం ఉపాధి నిధులు రూ.నాలుగు లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు. మాజీ సర్పంచ్ మారుతి యాదవ్, బీజేపీ నాయకులు ఉప్పు దత్తాత్రి, కనకయ్య, సాయినాథ్, స్వామి, నాగేందర్ తదితరులు ఉన్నారు.

తహసీల్దార్‌కు సన్మానం

ఖానాపూర్: ఇటీవల తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన శివరాజ్‌ను సోమవారం మండలంలోని రేషన్‌డీలర్ల సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. సురేశ్, వెంకటేశ్వర్లు, రాజేందర్, కిషన్, రాజేశ్వర్, రమేశ్, శోభన్, గణేశ్ తదితరులు ఉన్నారు.

నేడు విద్యుత్ సదస్సు

మామడ: మండల కేంద్రంలోని రైతువేదికలో మంగళవారం విద్యుత్ వినియోగదారుల సమావేశం నిర్వహించనున్నట్లు ఏఈ బాలయ్య ఓ ప్రకటనలో తెలిపారు. వినియోగదారులకు సమస్యలు ఉంటే ఫోరంలో తెలియజేయాలని సూచించారు. మామడ, ఖానాపూర్, దస్తురాబాద్, కడెం, పెంబి మండలాలకు చెందిన వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

వైభవంగా లక్ష్మీనర్సింహస్వామి కల్యాణం



కల్యాణం తిలకిస్తున్న భక్తులు

పెంబి: మండలంలోని షెట్‌పల్లి గ్రామంలో కడెం వాగు ఒడ్డున పురాతనమైన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ వార్షికోత్సవం సోమవారం నిర్వహించారు. ఈసందర్భంగా వేద పండితులు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కల్యాణం జరిపించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కల్యాణాన్ని తిలకించేందుకు భక్తులు వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రామేశ్వర్‌రెడ్డి, సురేశ్, శంకర్, స్వప్నీల్ రెడ్డి, మల్లేశ్, సుధాకర్‌గౌడ్, బాపయ్య, మనోహర్, సంతోష్, ప్రమోద్ తదితరులు ఉన్నారు.

విజయ సంకల్పయాత్రకు తరలిరావాలి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రామారావుపటేల్

భైంసాటౌన్: కేంద్రంలో మూడోసారి బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు లక్ష్యంగా విజయ సంకల్పయాత్ర చేపడుతున్నట్లు ఎమ్మెల్యే రామారావుపటేల్ తెలిపారు. సోమవారం పట్టణంలోని ఎస్ఎస్ కాటన్‌లో ఆ పార్టీ నాయకులతో కలిసి విజయ సంకల్ప యాత్ర పోస్టర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బాసర నుంచి మంగళవారం ప్రారంభమయ్యే విజయ సంకల్పయాత్ర మధ్యాహ్నం భైంసా చేరుకుంటుందన్నారు. పట్టణంలోని ఎస్ఎస్ కాటన్‌లో నిర్వహించే బహిరంగ సభకు అసోం సీఎం హిమంత బిశ్వ శర్మ హాజరవుతారని.. కార్యకర్తలు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్ర కార్యవర్గసభ్యులు నారాయణ్‌రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ తాడేవార్ సాయినాథ్, ఎంపీపీ అబ్దుల్ రజాక్, పట్టణాధ్యక్షులు మల్లేశ్వర్, గాలి రవి, దిలీప్, తదితరులు ఉన్నారు.

'అధిష్టానం నిర్ణయిస్తే పోటీలో ఉంటా'

కుంటాల: కాంగ్రెస్ తరపున పోటీ చేసేందుకు ఆదిలాబాద్ ఎంపీ టికెట్‌కు దరఖాస్తు చేసుకున్నానని.. అధిష్టానం అభ్యర్థిగా తనను నిర్ణయిస్తే పోటీలో ఉంటానని ఉమ్మడి జిల్లా పరిశ్రమలశాఖ రిటైర్డ్ జనరల్ మేనేజర్ జాదవ్ రాం కిషన్ నాయక్ పేర్కొన్నారు. సోమవారం కుంటాలలో కాంగ్రెస్ ముఖ్య నాయకులతో సమావేశమై మాట్లాడారు. కార్యక్రమంలో ప్యాక్స్ మాజీ చైర్మన్ జుట్టు లక్ష్మణ్, బక్కయ్య, మండల కన్వీనర్ యూనుస్, యూసుఫ్, జలన్న, భోజన్న తదితరులు పాల్గొన్నారు

తానూరు: మండలం కేంద్రంలో కాంగ్రెస్ కార్యకర్తలతో ఆ పార్టీ సీనియర్ నాయకులు జాదవ్ రాంకిషన్ నాయక్ సమావేశమయ్యారు. ఎంపీ టికెట్‌కు దరఖాస్తు చేసుకున్నానని.. తనకు మద్దతు ప్రకటించాలని కోరారు. పుండలిక్, మాధవ్‌రావ్ పటేల్, సదాశివ్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో సౌకర్యాలు కల్పిస్తాం



ఎమ్మెల్యేకు స్వాగతం పలుకుతున్న విద్యార్థులు

నిర్మల్‌టౌన్: విద్యార్థులకు ఇబ్బందులు రాకుండా పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తామని నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని జుమేరాత్‌పేట్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో కేంద్ర ప్రభుత్వం రూ.40.50 లక్షలతో నిర్మించే అదనపు తరగతి గదులకు సోమవారం శంకుస్థాపన చేశారు. సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో అధికారులు, నాయకులు ఉన్నారు. నిర్మల్‌లోని నాయుడువాడ కాలనీలో కేంద్ర ప్రభుత్వం రూ.ఎనిమిది లక్షలతో నిర్మించే సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

ఉత్సవమూర్తుల శోభాయాత్ర



కడెం: మండలంలోని దిల్దార్‌నగర్, ఎలగడప, సారంగపూర్ గ్రామాల సమీపంలో అక్కకొండ లక్ష్మీనరసింహుడి బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యా యి. సోమవారం రాత్రి ఎలగడప గ్రామం నుంచి ఉత్సవమూర్తులను పల్లకిలో శోభాయాత్రగా లక్ష్మీనరసింహస్వామి ఆలయం వరకు మంగళహారతులతో తీసుకొచ్చారు.